తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

11 జూన్ 2025

పేజీలు : 10





# ఏరువాక సాగారో.. రన్నో చిన్నన్నా..

**రైతు తొలి పండుగ ఏరువాక మొదలైన ఖరీఫ్ వ్యవసాయ పనులునెడు ఏరువాక పౌర్ణమి**



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి)**

వాగులు, వంకలు, ఏరులు అన్నీ వానాకాలంలో కలిసిపోయి ప్రవహించి పంటలకు ప్రాణంగా నిలుస్తాయి కాబట్టి ఏరువాక అని పేరు వచ్చిందని కొంత మంది అభిప్రాయం. ఏరు అంటే ఎద్దులకు కట్టి దున్నటానికి సిద్ధంగా ఉన్న నాగలి అని అర్థం. వాక అంటే దున్నటం. నాగలితో భూమిని దున్నుతున్నప్పుడు ఏర్పడిన చాలును "సీత" అంటారు. నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవ సాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. దీనినే పూల పౌర్ణమి అని కూడా అంటారు. ఇంతకీ ఈ ఏరువాక పౌర్ణమి విశిష్ఠత ఏమిటి... దాన్ని ఈరోజు ఎందుకు చేసుకుంటారంటే.. వైశాఖ మాసం ముగిసి జ్యేష్ఠం మొదలైన తరువాత వర్షాలు కురవ డం మొదలవుతాయి. ఒక వారం అటూ ఇటూ అయినా కుడా జ్యేష్ఠ పౌర్ణమి నాటికి తొలకరి పడక మానదు. భూమి మెత్తబడకా మానదు. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు అది శుభారంభం అన్నమాట. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభిం చడం అనే పనిని ప్రారంభిస్తారు. అయితే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకూ ఎందుకు ఆగడం, ఖాళీగా ఉంటే కాస్త ముందర నుంచే ఈ దుక్కిని దున్నేయ వచ్చు కదా అన్న అనుమానం రావచ్చు. ఎవరికి తోచినట్లు వారి తీరికని బట్టి వ్యవసాయాన్ని సాగిస్తే ఫలి తాలు తారుమారైపో తాయి. సమష్టి కృషిగా సాగేందుకు పరాగ సంపర్కం ద్వారా మొక్క ఫలదీకరణం చేందేం దుకు, రుతువుకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగిం చేందుకు.. ఇలా రకరకాల కారణాలతో ఒక వ్యవసాయక క్యాలెండర్ ను ఏర్పాటు చేశారు మన పెద్దలు. అందులో భాగమే ఈ ఏరువాక పౌర్ణమి కొంత మంది అత్యుత్సాహంతో ముందే ప్రారంభించకుండా, కొందరు బద్ధకించకుండా ఈ రోజున ఈ పనిని చేపట్టక తప్పదు.

**తొలకరి పలకరింపుతో ఆనందంలో రైతులు**

ఏరువాక పౌర్ణమికి ముందే జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో తొలకరి జల్లులు. పలుకరించడంతో మట్టి వాసనతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మే చివరి వారం నుంచి జిల్లాలో పలు మండల్లాలో వర్షాలు కురిసినప్పటికి రైతులు దుక్కులు దున్నుకోవడానికి అవసరమైన వర్షపాతం నమోదు కాకపోవ మంతో ఆశాశం వైపు నిరాశగా ఎదురు చూశాడు కానీ గత మూడు నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురవడంతో రైతుల ఆశలకు రెక్కలు వచ్చాయి.

**రైతుల పండుగ ఎరువక**

ఈ రోజు వ్యవసాయ పనిముట్లు అన్నింటినీ కడిగి శుభ్రం చేసుకుంటారు. రైతులు. వాటికి పసుపు కుంకుమలు అద్ది పూజించుకుంటారు. ఇక ఎద్దులు సంగతి అయితే చెప్పనక్కర్లేదు. వాటిని శుభ్రంగా స్నానం చేయించి వాటి కొమ్ములకు రంగులు పూసి కాళ్లకు గజ్జలు కట్టి పసుపు కుంకుమతో అలంకరిస్తారు. పొంగలిని ప్రసాదంగా చేసి ఎద్దులకు తినిపిస్తారు. ఇక ఈ రోజున జరిగే తొలి దుక్కులో కొందరు తామ కూడా కాడికి ఒక పక్కన ఉండి ఎద్దులతో సమానంగా నడుస్తారు. వ్యవసాయ జీవనంలో తమకు అండగా నిలిచి కషసుఖాలను పాలుపంచుకునే ఆ మూగ జీవాల పట్ల ఇలా తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తారు. ఒక ఏరువాక సాగుతుండగా అలుపు తెలియకుండా పాటలు పాడుకునే సంప్రదాయమూ ఉంది. అందుకే ఏరువాక పాటలు నాగలి పాటలకి మన జానపద సాహిత్యంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది.

**పెరిగిన పత్తి సాగు విస్తీర్ణం**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం సాగు విస్తరణ పెరిగినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. గత సంవత్సరం వర్షాకాలం ఖరీఫ్ సీజన్‌లో 7.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ వర్షాకాలం సీజన్‌లో 8,04,512 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేశారు. దీంట్లో 3లక్షల 87,539 వేల ఎకరాల్లో పత్తిపంట సాగవుతుందని, 1,65,173 లక్షల ఎకరాల్లో వరిపంట, 4 వేల ఐదు వందల ఎకరాల్లో మొక్క జొన్న, 79,163 వేల ఎకరాల్లో సోయాబిన్, 84, 821 వేల ఎకరాల్లో కంది, 7,987 వేల ఎకరా ల్లో మినుములు, 14,826 వేల ఎకరాల్లో పెసర్లు, 20వేల ఐదు వందల ఎకరాల్లో చెరుకు, 18వేల ఐదువందల ఎకరాల్లో కూరగాయల పంటలసాగవుతాయని అంచనా వేశారు.

# నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి

**రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ**



**వనపర్తి బ్యూరో,జూన్ 10 జనంసాక్షి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి అనే నినాదంతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ద్వారా సమస్యలకు పరిష్కారం సాధ్యమని, హింస మార్గంలో దేశంలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారంకాలేదని స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం అహింసా మార్గంలో వచ్చినట్లే, తెలంగాణ రాష్ట్రం కూడా ఉద్యమాలను ప్రజాస్వామ్యబద్ధంగా సాధించుకున్న దాఖలానే ఉంచారని పేర్కొన్నారు. అర్బన్ నక్సలైట్ల రూపంలో మేధావులుగా యూనివర్సిటీల్లో చలామణి అవుతూ, పేద విద్యార్థుల అమాయకత్వాన్ని దుర్వినియోగం చేస్తూ అడవుల్లోకి మావోయిస్టు మార్గ ంలో నడిపించడాన్ని ఆయన తీవ్రంగా ఖం డించారు. వారి పిల్లలను విదేశాలకు పంపి స్తూ, ఇతరుల పిల్లలను తుపాకుల మార్గంలో ముంచడమొక దారుణమైన రాజకీయమేనని అన్నారు. మావోయిజం ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి అడుగుపెట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లు, పాఠశాలలు, వైద్య సదుపాయాల లేని గ్రామాలు నక్సలిజం వల్లే అని, ఇది అభివృద్ధి వ్యతిరేక సిద్ధాంతమని తెలిపారు. నక్సలైట్లు చర్చల కోసం రాయబారాలు పంపించే ప్రయత్నాలు, తమ ఉనికి ప్రమాదంలో పడినప్పుడే మాత్రమే జరుగుతున్నాయని, నిజమైన శాంతికోరిక ఉంటే తుపాకులను వదిలి, ప్రజాస్వామ్యాన్ని అంగీకరించి రాజకీయాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కుమార్,కార్తీక్, బంటి, పవన్,వెంకీ,భాస్కర్, వినయ్, భాను తదితరులు పాల్గొనారు.

# పిల్లలందరూ బడికి రావాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 10(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠ శాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసా గుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సైతం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారు ్థలను నమోదు చేయాలని తల్లిదండ్రులను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందు తాయని కలెక్టర్ తల్లిదండ్రులకు సూచిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్ ఫ్రీగా అందిస్తున్నట్టు తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థులకు సరిపడా నోట్ పుస్తకాలను సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలల పునః ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలంలో ఎక్కడైనా శిథిల వ్యవస్థలో ఉన్న భవనాల్లో తరగతులు నిర్వహించొద్దని మండల విద్యాధికారికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# విద్యాపర్తికి పూర్వ వైభవం

**- మరో విద్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ**

**- అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి**

**- రూ .3కోట్ల 50లక్షలు మంజూరు**



**వనపర్తి బ్యూరో, జూన్ 10 జనంసాక్షి**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నిరంతర కృషి పట్టుదల వలన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యాపర్తిగా పేరెన్నికగన్న వనపర్తి నియోజకవర్గం పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. ఇప్పటికే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి నేడు టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది.నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేసింది. వనపర్తి నడిబొడ్డున ఉన్న బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు అధునాతన హంగులతో నూతన భవన నిర్మాణాలు చేపట్టింది. వసతిగృహాలలో ఉండి విద్యనభ్యసించే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి వారి ఇబ్బందులను తొలగించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తోంది. నూతన మండలాలలో నూతనంగా కేజీబీవీ పాఠశాలలను ఏర్పాటు చేసి బాలిక విద్యాభివృద్ధికి బాసటగా నిలిచింది. పాఠశాల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేసి సర్వం సిద్ధంగా ఉంచింది. పదేళ్ల పాలనలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థ నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు.




## ఉచిత న్యూరో, డయాబెటిక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

### మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాహితి రాము

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల మనీ న్యూరో, డయాబెటిక్ ఆసుపత్రి, (ఐఎంఎ) మంజీరా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 11 బుధవారం ఉచిత న్యూరో, డయాబెటిక్ చికిత్సలు నిర్వహిస్తున్నట్లు సాహితీ ఆసుపత్రి, మనీ న్యూరో డయాబెటిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాహితీ రాము తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి బైపాస్ రోడ్డు ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల మనీ న్యూరో డయాబెటిక్ ఆస్పత్రి ఆవరణలో ఉచిత వైద్య చికిత్స నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నరాలకు సంబంధించిన సమస్యలు, పక్షవాతం, వెన్నుపూస నొప్పి, ఫిట్స్ మూర్చ వ్యాధి, స్వాతప్పుట, కాళ్లు చేతులు తిమ్మిర్లు మంటను, మెడ నొప్పులు నడుము నొప్పులు, తలనొప్పి మైగ్రేన్ , నిద్రకు సంబంధించిన సమస్యలు, పిల్లలల్లో వచ్చు ఫిట్స్, ఆలోచన శక్తి తగ్గడం, అడుగులు తడబడడం , కండరాల నొప్పులు, నరాల బలహీనత, కాళ్లు చేతులు వణుకుట, మెదడులో రక్తం గడ్డ కట్టడం తదితర వ్యాధులకు డాక్టర్ పవన్ కుమార్ (ఎండి డిఎం న్యూరాలజీ నిమ్స్) డాక్టర్ శ్రీనివాస్ జనరల్ ఫిజీషియన్, డయాబిటాలజిస్టలు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సాహితీ రాము తెలిపారు.

## ఘనంగా శ్రీ లింగమయ్య స్వామి జాతర



**మక్తల్, జూన్ 10 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని కర్ని గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమయ్య స్వామి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. ఉత్సవాల సందర్భంగా మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు మేళ తాళాలతో కాగులను నెత్తిన ఎత్తుకుని గ్రామ సమీపంలోని స్వామివారి ఆలయం వరకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం స్వామివారి ఆలయం వద్ద భక్తులు కొండలలో ప్రత్యేకంగా తయారుచేసిన పచ్చిపులుసు, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రీతిపాత్రమైన బండారు(పసుపు)ను చల్లుకుంటూ భక్తులు తన్మయత్వం చెందారు. ఉత్సవాల సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో కర్ని లింగమయ్య గుట్టలన్నీ భక్తజనసంద్రంగా మారి పరవశించిపోయాయి. ఇటీవలే స్వామి వారి ఆలయాన్ని పునర్నిర్మించడంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేయడంతో ఆలయం సరికొత్త రూపు సంతరించుకొని భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నిర్వాహకులు తగిన ఏర్పాట్లను చేశారు.

## శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేద్దాం : సిపిఐ

**జడ్చర్ల, జూన్ 10 (జనం సాక్షి):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాలను జయంప్రదం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నస్రుల్లాబాద్ గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాలకిషన్ మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని, ఉత్సవాలలో కార్మికులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి. సత్యనారాయణ రెడ్డి, నస్రుల్లాబాద్ గ్రామ శాఖ కార్యదర్శి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సుఖ సంతోషాలతో ప్రజలు ఉండాలి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)**



జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి,సామర్థ్యం కలగాలని ప్రార్థించినట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రం నీలా దేవి, రాంబాబు నాయక్, రెణికుంట్ల ప్రవీణ్ లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కా రమై, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, పాడి పంట లు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని, అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ముందుకెళ్లాలని తల్లిని ప్రార్థించామని చైర్మన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్డిఓ అలివేలు,డిఎస్పీ మొగలయ్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఈ.ఓ పురేందర్, అలంపూర్ తహసీల్దార్ మంజుల, స్థానిక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేటలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్




**రేవల్లి, జూన్ 10 (జనంసాక్షి)**

"వికసిత్ కృషి సంకల్ప్ అబియాన్" అను కార్యక్రమాన్ని మంగళవారం గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు నిర్వహించారు. "వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు", "ప్రభుత్వ సబ్సిడీలు" మొ దలగు అంశాల గురించి రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త కె. సురేష్ కుమార్, భారత వ్యవసాయ పరిశోధన మండలి – నూనె గింజల పరిశోధనం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మమ్మ భూమి ఆరోగ్యం గురించి, సమగ్ర వ్యవసాయం గురించి వివరించారు. పచ్చి రొట్ట పంటలైన జీలుగ, జనుము వాడకం గురించి, వివిధ ఉద్యాన మరియు వ్యవసాయ పంట లలో చేయవల్సిన యాజమాన్య చర్యలను వివరించారు. వరి, ఆముదం, పల్లి, ఆయిల్ పామ్, కూరగాయలు మొదలైన పంటల సాగులో నూతన యాజమాన్య మెలుకువలు వివరించారు. వనపర్తి జిల్లా ఉద్యాన అధికారి శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఉద్యాన అధికారి పామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాల (డ్రిప్, స్ప్రింక్లర్, పండ్ల తోటల సాగు, మల్చింగ్, పందిరి కూరగాయల సాగు) ను వివరించారు. ఐ ఎఫ్ ఎఫ్ సీ ఓ అధికారి రాజు, నానో ఫెర్టిలైజర్స్ ఉపయోగాలను, వాడకం లో మెళుకువలను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్ నాయక్ వ్యవసాయ శాఖ సబ్సిడీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదర, సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రిక కరుణాకర్



**సంగారెడ్డి, జూన్ 10 (జనం సాక్షి)**

వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారమె లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రిక కరుణాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణం లోని 30వ వార్డు ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చంద్రిక కర్నాకర్ హామీ ఇచ్చారు. వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తన దృష్టికి తీసుకువస్తే, త్వరితగతిన పరిష్కారం చేస్తానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇటీవలి రోజుల్లో అయ్యప్ప కాలనీలో రోడ్డు పరిస్థితి దయనీయంగా మారిందని, వర్షాకాలం సమీపిస్తున్న వేళ, కాలనీవాసులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడడంతో తన దృష్టికి తేవడం జరిగిందన్నారు. కాలనీలోని ప్రతి కుటుంబం సమస్యలపై నాకు అవగాహన ఉందని, ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అవసరమైన చోట సాయం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. కాలనీలో రోడ్డు వేయడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేవదాస్, ఎక్సైజ్ రాములు, మధుసుధన్ రెడ్డి, దిలీప్, సతీష్, చంద్రమోహన్, రమేష్ రెడ్డి,వార్డెన్ అంజన్న, యూకో బ్యాంకు శ్రీనివాస్, శకుంతలమ్మ, కన్నయ్య గారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సాంబశివరావుకు క్షమాపణ చెప్పాలి

### ఆయనపై వేసిన తప్పుడు పిటిషన్ కొట్టివేత

### పోతిరెడ్డిపల్లిలో సిపిఐ నాయకులు సంబరాలు

### - సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల, జూన్ 10 (జనంసాక్షి)**



సిపిఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావుకు నందు అగర్వాల్ వెంటనే క్షమాపణ చెప్పాలని సిపిఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుండి భారీ మెజార్టీతో గెలిచిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై అక్కసుతో ఆ ప్రాంతానికి చెందిన నందులాల్ అగర్వాల్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ చేయగా తెలంగాణ హైకోర్టు సమగ్రంగా విచారించి ఆ కేసును కొట్టివేయడాన్ని హర్షిస్తూ మంగళవారం మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యేగా కొత్తగూడెం నుంచి 30 వేల మెజార్టీతో గెలుపొందారని గుర్తు చేశారు. విజయాన్ని ఓర్వలేక, నందులాల్ అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేయగా తెలంగాణ హైకోర్టు విచారించి జూన్ 9న పిటిషన్ను కొట్టివేయడం జరిగిందన్నారు. వెంటనే కూనంనేని సాంబశివరావుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుబ్బాక బాబు, దుబ్బాక నాగేషు, బందెలి రవి, కొక్కొండ మహేష్, గర్నెపెల్లి ఉపేంద్ర, చింటూ, లింగంపల్లి మైపాల్, లింగంపల్లి నరేష్, దుబ్బాక మహేష్, ఎల్లవ్వ, పోచవ్వ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరికి హెూం శాఖ కేటాయించాలి

**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్**



**జడ్చర్ల, జూన్ 10 (జనం సాక్షి):** రాష్ట్ర మంత్రిగా ఎన్నికైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హెూం శాఖను కేటాయించాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు జూపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మంగళవారం బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటుతున్నా ముఖ్యమైన శాఖలు హెూం శాఖ, విద్యా శాఖలకు మంత్రులను నియమించకుండా నియంత పాలనకు తెర లేపారని, 7వ గ్యారంటీ సామజిక న్యాయమని పాలితులను పాలకులను చేయడమే మా ప్రభుత్వ విధానమని ప్రకటించిన ముఖ్యమంత్రి బీసీలకు జనాభా దామాషా ప్రకారం పాలనలో భాగస్వామ్యం కల్పించకుండా పార్టీ పదవులు కేటాయించడమే సామాజిక న్యాయమా, పాలనా పరమైన నామినేటెడ్ పోస్టులకు బీసీలు అర్హులు కారా అని అన్నారు. మంత్రి పదవులు పంపిణీలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హెూం శాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధానకార్యదర్శి లింగం పేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గోపాల్, జిల్లా నాయకులు, మాచారం శ్రీనివాస్,, కట్ట మురళి, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజు, శివ శంకర్, మండల కార్యదర్శి సురభి రఘు, ప్రచారకార్యదర్శి రాములు, సహాయ కార్యదర్శి చెన్నయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘన మౌని బంగారు బాబు**



**నాగర్ కర్నూల్, జూన్ 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మావో యిస్టులు ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలో కలవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీపురం చౌరస్తా దగ్గర నిరసన తెలిపారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘన మౌని బంగారు బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేలో భారత్ జిల్లా కన్వీ నర్ రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రసాద్ కుమార్, కాలేజ్ ప్రెసిడెంట్ శివ, వెంకటేష్, మల్లేష్, శివ, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌లో చదివి జిల్లా 3వ ర్యాంక్

**- సాధించిన చందపూర్ సురేష్**



**కృష్ణ, జూన్ 10 (జనం సాక్షి) :** ప్రభుత్వ స్కూల్‌లో చదివి జిల్లా స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన చందపూర్ సురేష్ అందరి అభినందనలు పొందుతు న్నారు. కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన చందపూర్ సురేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024-2025 పదవ తరగతిలో 526 మార్కులు సాధించారు. ప్రభుత్వ స్కూల్‌లో చదివి జిల్లా స్థాయిలో 3వ ర్యాంక్ సాధించడం పట్ల తల్లి దండ్రులు, కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సన్న బియ్యాన్ని పారదర్శకంగా అందిచాలి

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సన్న బియ్యాన్ని పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యాన్ని మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండల కేంద్రంలోని ఉన్న రాకొండా గ్రామంలోని 15వ నెంబర్ చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ చౌక ధరల దుకాణాన్ని పరిశీలించి, సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అలాగే ఈపాస్ డివైస్‌లో కొత్తగా అమలులోకి వచ్చిన సాఫ్ట్ వేర్ పని తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలలో అసంతృప్తి లేకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందుతున్న రేషన్ సేవలపై వారు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే అంశంపై ఫీల్డ్ లెవెల్ లో 'గ్రౌండ్ రియాలిటీ'ని స్వయంగా జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. రేషన్ షాపులో స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, స్టాక్ వివరాలు ప్రదర్శించే బోర్డులు, బయోమెట్రిక్ ఈపాస్ యంత్రాల పనితీరు, రిజిస్టర్ ప్రకారం ఓపెనింగ్, క్లోజింగ్ బ్యాలెన్స్ సరిగ్గా ఉన్నాయా లేదా అనే వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. దుకాణంలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, వారు ఎలాంటి సేవలు పొందుతున్నారు అనే విషయాలను కలెక్టర్ అక్కడి అధికారులు, డీలర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. రాకొండా గ్రామంలో ఉన్న 650 మంది రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సరఫరా ఒకేసారి అందించగలుగుతున్నారా అనే అంశంపైనా ప్రశ్నించారు. రేషన్ బియ్యం నాణ్యత, సరఫరా తీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని, లబ్ధిదారులకు పారదర్శక విధానంలో, సకాలంలో నాణ్యమైన సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



## రోడ్డుకు ఇరువైపులా ప్రమాధాకరంగా చెట్లు

**- ప్రమాదాలకు కారణం అవుతున్న కంప చెట్లు**

**- తొలగించాలని కోరుతున్న గ్రామస్తులు**

**రేవల్లి, జూన్ 10 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి నాగర్ కర్నూల్ జిల్లా నుండి తూడుకుర్తి గ్రామం నుంచి తల్పునూర్ వరకు గల రోడ్డు గ్రామానికి వెళ్లే దారిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తూడుకుర్తి శివారిలో గల మూల మలుపుల దగ్గర రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరగడంతో దారి గుండా వచ్చే వాహనాలు అతి సమీపంలో వచ్చేదాకా కనిపించక ప్రమాదాలు అవుతున్నాయి. అధికారులు స్పందించి చెట్లను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తల్పునూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. తూడుకుర్తి గ్రామానికి చెందిన రైతు తన పొలానికి నీళ్లు పెట్టుకోవడానికి కెనాల్ కాల్వకు అడ్డు కట్ట వేయడంతో రోడ్డుపై నీరు పారదంతో పూర్తిగా రోడ్డు ప్రమాదకరంగా మారింది. గ్రామానికి రోడ్డు వేసి దాదాపుగా 15 సంవత్సరాలు అవుతున్న ఒక్కసారి కూడా రోడ్డు వేసిన దాఖలాలు లేవు. ఈ విషయంపై ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తల్పునూర్ చైతన్య యువజన సంఘ అధ్యక్షులు, సభ్యులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంజెఆర్



**ఉర్కొండ, జూన్ 10 (జనం సాక్షి) :** ఉరుకొండ మండల కేంద్రనికి చెందిన బిజెపి గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ గౌడ్ సోదరుడు జగదీష్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్‌తో నెల రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ఎంజెఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పరిశుభ్రత పక్కాగా ఉండాలి : ఎంఇఓ

**వీపనగండ్ల, జూన్ 10 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్లకు పాఠశాలలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని స్కావెంజర్లు పాఠశాల తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాలలో పరిశుభ్రత అవగాహన గురించి ఆర్‌పిగా వ్యవహరిస్తున్న రఘు స్కావెంజర్లకు పరిశుభ్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రఘు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విధంగా పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థులు ఉపయోగించి టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి వెంకటేష్, స్కావెంజర్లు పాల్గొన్నారు.



# ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు వెంటనే రద్దు చెయ్యాలి

**- బహుజన సమాజ పార్టీ గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు పులికల్ శశి, బండారి రాజు**



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)**

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు వెంటనే రద్దు చెయ్యాలని బహుజన సమాజ పార్టీ అలంపూర్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు పులికల్ శశి, బండారి రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడారు. 'గత పది నెలలుగా చుట్టుపక్కల 12 గ్రామాలు ఫ్యాక్టరీ వద్దంటే వద్దంటూ ఉద్యమిస్తున్నారు. ఈ సంవత్సరం జనవరిలో రిలేదీక్షలు కూడా చేపట్టారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సందర్భాల్లో వినతులు కూడా అందించారు. చివరకు కాంగ్రెస్ నేతలు, అధికారుల హామీ మేరకు రిలే దీక్షలు విరమించిన ప్రజలు, ఇటీవల ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు పూనుకోవడంతో తీవ్రంగా ప్రతిఘటించారు. మంగళవారం అర్ధరాత్రి తెల్లవారుజామున ప్రైవేటు సైన్యాన్ని రంగంలోకి దింపిన యాజమాన్యం, కంటైనర్లు, ఫ్యాక్టరీ కోసం సామాగ్రిని అక్కడకు తీసుకొచ్చింది. అదేరోజు విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున మరోసారి ఆందోళనకు దిగారు. ఫ్యాక్టరీ పెట్టబోమని మాటిచ్చి తప్పారని రైతులంతా మండిపడ్డారు. రైతులంత పచ్చని పొలాలలో సాగు చేసుకోబోయే సందర్భాలలో ఇటువంటి ఫ్యాక్టరీ పెట్టడం వలన రైతుల కడుపులు మీద కొట్టినట్టు' అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆ ఫ్యాక్టరీని అక్కడ నిర్మించకుండా ఆపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది అన్నారు. ఇత్తనల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేసే రైతులు పైన కేసులు నమోదు చేయడం చాలా అన్యాయమని, ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి వహిస్తే ఆ 12 గ్రామాల తరఫున బహుజన సమాజ్ పార్టీ వాళ్ల వెంట ఉండి పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.

## ఉచిత బియ్యంపై విస్తృత ప్రచారం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఇస్తున్న ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పై నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఒక కిలో కలిపి మొత్తం 6 కిలోలు బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే కేంద్రం ఇస్తున్న 5 కిలోల బియ్యానికి ప్రచారం ఇవ్వకుండా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నచిన్న విమర్శలు ఉన్నాయి. కాగా ఈ నెలలోనే మూడు నెలల రేషన్ ఒకే సారి ఇస్తుండటంతో. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కేంద్రం ఇస్తున్న బియ్యం పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి రేషన్ షాపు సమీపంలో ప్రధాని నరేంద్రమోదీ ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కేంద్రం ఇస్తున్న 5 కిలోలు రాష్ట్రం ఇస్తున్న ఒక కిలో బియ్యం పై ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతు కేంద్రం పెద్ద ఎత్తున బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజలకు తెలియడం లేదని అంతా రాష్ట్రమే పంపిణీ చేస్తున్నదని ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మభ్య పెట్టిందన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ కరోనా కాలం నుంచి ఉచితంగా ఏ ఒక్క పేద మనిషి ఆకలితో అలమటించొద్దని బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్‌కు ఎస్పీ అభినందన



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మనోపాడ్,శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ల లో పనిచేస్తు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన కె.చెన్న కేశవులు, ఎన్.వెంకప్పలను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మంగళవారం తన కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి పట్టీలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు తో పాటు, విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు . ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు.పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యా లని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి నగర్ సి ఐ టాటా బాబు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పర్ణికా రెడ్డికి పిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల హర్షం





**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం ఆనందోత్సవం వ్యక్తం చేశా రు. మంగళవారం పట్టణంలోనీ అశోక్ నగర్లో జరుగుతున్న గజలమ్మ దేవత జాతరలో ఆ ప్రాంత బస్తీ యువజన కాంగ్రెస్ నాయకులు, శివన్న సైన్యం కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా "షి ఇస్ ది హీరో ఆల్వేస్ ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి" అంటూ నినాదాలు చేశారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రార్థించారు.

**ఎమ్మెల్యేను సన్మానించి కాంగ్రెస్ నాయకులు**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమి తులైన నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్యం పర్ణిక రెడ్డిని మంగళవారం స్థానిక సివిఆర్ బంగ్లాలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సలీం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పూల మొక్కను అందించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వెంకు గౌడ్, ఎండి మాజీద్ పాష పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర క్రీడా పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించిందని జిల్లా క్రీడా యువజన అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నారని తెలిపినారు. జూన్ 7 నుంచి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని, విద్యార్థినీ విద్యార్థులు www.tgss.telangana.gov.in వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. నారాయణపేట జిల్లా స్థాయిలో నిర్వహించే ఎంపికలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని, ఐడి acknowledgement ఉన్నవారే ఈ జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని తేది: 15 వరకు సాయంత్రం 5:00 గంటల లోపు విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9490409900ను సంప్రదించాలని అన్నారు. ప్రవేశం కోరే విద్యార్థులుఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగు 6x10 మీటర్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ ,మెడికల్ టెస్ట్ ఉంటుందని తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయ ప్రారంభోత్సవం



**అమరచింత, జూన్ 10, జనంసాక్షి :** అమరచింత మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనాన్ని మంగళవారం ఎంపీడీవో చెన్నమ్మ ఆధ్వర్యంలో ప్రారంభో త్సవం చేశారు. ఇంతకుముందు అద్దె ఇంటిలో 2019 నుంచి ఎంపీడీవో ఆఫీసుగా వినియోగిం చుకున్నారు. ఇంటి అద్దెను చెల్లించడం లేదని ఆ ఇంటి యజమాని మాటి మాటికి ఆఫీసుకు తాళం వేస్తున్న సంఘటన పాఠకులకు తెలిసిందే. జిల్లా కలెక్టర్, మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా పట్టణంలోని ఉర్దూ పాఠశాల ఆవరణలో పాత గదులకు మరమ్మతులు చేసి ఎంపీడీవో ఆఫీసుకు అధికారులు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని చేశారు. మండలంలోని ప్రజలందరికీ అనుకూలం గా ఈ కార్యాలయం ఉన్నదని ఎంపీడీవో చెన్నమ్మ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్సై. బి. సురేష్, ఎంపీఓ. నరసింహయ్య, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు, మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్, సోషల్ మీడియా తౌఫిక్, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థలపై అధికారుల పర్యవేక్షణ శూన్యం

**- పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరెల్లి దానయ్య, హరీష్ కుమార్**




**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)** ప్రైవేటు విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికా రుల ప్రైవేట్ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ శూన్యం, ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% పేద విద్యార్థులకు సీట్లు ఉచితంగా అందించాలని మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పి వై ఎల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి తారయ్య హరీష్ కుమార్ విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భ ంగా వారుమాట్లాడుతూ విద్యా సంవత్సరం పునః ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజ మాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించు కున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని అని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్య వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను, విద్యార్థులు విద్యార్థులు చదివే పుస్తకాల విషయంలో తలకి మించిన భారంగా అధిక ఫీజులు గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాం డ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం, తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసా గించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌ కర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపా యలు డిమాండ్ చేసిన విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుద్ధి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి
- ప్రతినెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)**
ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి,భూ సమస్యలు, ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితలపై అణిచివేత, అసమానత్వం, అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని వెల్లడించారు. జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు గ్లాస్‌ల పద్ధతి, కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అందుకు ఎస్ఐలు, తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రత్యేకంగా రాయపురం గ్రామంలో వివక్ష ఎక్కువగా ఉన్నందున ఆర్డీఓ,డీఎస్పీలు చొరవ చూపి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎథనాల్ ఫ్యాక్టరీ ఘటనపై నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, ఎవరికీ అన్యాయం జరగకూడదని ఆదేశించారు. ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ , ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను కలెక్టర్ వివరించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 85 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కులాంతర వివాహాల క్రింద మొత్తం 59 దరఖాస్తులు అందగా,6 జంటలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు. నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేయాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని,ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ సెప్టెంబరు 2023 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 62 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో 19 కేసులు విచారణలో ఉన్నాయని,మిగతా కేసులకు చార్జ్‌షీట్ వేసినట్లు తెలిపారు.ఈ కేసుల్లో ఒకటిలో నిందితులకు శిక్ష విధించబడినట్టు పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో 32 కేసులకు సంబంధించి రూ.38.75 లక్షల నష్టపరిహారం బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో ఉన్న కేసులన్నింటిపై నెలలోపే పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ్ రావు,కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డీఓ అలివేలు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రమేష్ బాబు, డిఎస్పీ మొగలయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం

**సంగారెడ్డి టౌన్ జూన్ 10 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణ శివారులో గల మహబూబ్ సాగర్ చెరువులో ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయిందని పట్టణ సీఐ రమేష్ తెలిపారు. మృతురాలి వయసు 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి ఉంటుందని మహిళ ఒంటిపై నీలం రంగు లోయర్ నీలపు రంగు కుర్తా ధరించి ఉందని తెలిపారు. బట్టలు ఉతుక్కోవడానికో (లేదా) కాలకృత్యాలకొ వచ్చి ఇక్కడ ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి చనిపోయి ఉండచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన మహిళ గురించి ఎవరికైనా సమా చారం తెలిసిన ఎడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 8712656718, 871253 9107సమాచారం ఇవ్వాల్సినదిగా సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ తెలిపినారు.



## చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే జరిమాన

**మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**

**జడ్చర్ల, జూన్ 10 (జనం సాక్షి):**
రోడ్లపై, డ్రైనేజీలలో, ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడవేస్తే రూ.500 నుంచి 5 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు 9వ రోజు మంగళవారం 21వ వార్డులో తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ జడ్చర్లలో ఒక్కరోజు మొత్తం 25 టన్నుల చెత్త వస్తుందని, తడి, పొడి చెత్త వేరు చేయడం ద్వారా తడి చెత్త కంపోస్టు గాను, పొడి చెత్తను డి.ఆర్.సి.సి చేయడం ద్వారా మహిళలకు ఆదాయం సమ కోరుతుందని, చెత్తను రీ యూస్ చేసుకోవచ్చు అన్నారు. మహిళ సంఘాల సభ్యులు అందరూ తడి పొడి, చెత్త పైన ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చేయాలని సూచించారు. ముందుగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం 17వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించి, అదే వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి ప్రారం భించారు. అలాగే 22వ వార్డు పాత బజార్ లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక చర్య ఒక మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలలో కౌన్సిలర్లు చైతన్య గౌడ్, జ్యోతి రెడ్డి, రమేష్, నాయకులు కోనేటి నరసింహులు, శ్యామ్, మహిళా సంఘం ఆర్పీలు, సభ్యులు తదితరులు ఉన్నారు.





## గుప్పుమంటున్న గుడుంబా

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**అచ్చంపేట జూన్ 10 (జనం సాక్షి)**
అచ్చంపేట నడిబొడ్డిలో విచ్చలవిడిగా నాటుసార విక్రయాలు ఆబ్కారీ కార్యాలయనికి కూత వేటు దూరంలో పాత బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద అడ్డు అదుపు లేకుండా నాటు సారా అమ్ముతున్న మహిళలు.. నాటు సారా త్రాగి రోడ్లపై పడి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అచ్చంపేట ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అచ్చంపేట పట్టణంలో మరియు గ్రామాలలో గల్లిగల్లిన ఎటు చూసినా నాటుసారా అమ్మకాలను జరుపుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గుడుంబాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## మహిళా సంఘాలకు సివిల్ హాస్పిటల్‌లో హెల్త్ క్యాంప్




**హుస్నాబాద్, జూన్ 10(జనంసాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమ కార్యాచరణ లో భాగంగా పురపాలక సంఘం కమిషనర్ టీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సిద్దిపేట రోడ్డు తిరుమల గార్డెన్ డ్రైనేజీలో ప్లాస్టిక్ ను జేసీబీ సహాయంతో తొలగించారు. స్ట్రీట్ వెండర్స్‌కి యూబీఐ బ్యాంకులో 30 మందికి హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించారు. అనంతరం మహిళా సంఘాలకు సివిల్ హాస్పిటల్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రావు, సూపరింటెంట్ రమేష్ రెడ్డి,ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సంజీవ్, పర్యావరణ అధికారి రవి కుమార్, వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, సాంబరాజు,శివ, భవాని,వెంకటేష్,వంశీ, మమత, జలేంధర్,ప్రసాద్,సత్తార్, జవాన్ ప్రభాకర్, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పందిళ్ళలో ఉచిత వైద్య శిబిరం



**హుస్నాబాద్, జూన్ 10(జనంసాక్షి)**
సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్న వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం లో 360 వరకు రక్త పరీక్షలు,మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి హాస్పిటల్‌కి రెఫెర్ చేసి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హాస్పటల్లో గల వైద్య సేవలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళ గ్రామ మాజీ తాజా సర్పంచ్ రమేష్ , మార్కెటింగ్ సిబంది పాల్గొన్నారు.



## నిమ్జ్ ప్రాంతంలో పర్యటించిన స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**హుందాయి కంపెనీకి కేటాయించిన భూముల పరిశీలన**

**ఝరాసంగం, జూన్ 10(జనం సాక్షి)**
మండల పరిధిలోని చీలపల్లి, ఎల్గోయి,బర్దిపూర్ గ్రామ శివారులో గల నిమ్జ్ భూములను మంగళవారం తెలంగాణ స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్ కుమార్ పరిశీలించారు. ఇప్పటి వరకు సేకరించిన భూముల వివరాలు ఇంకా సేకరించాల్సినదాని గురించి, నిమ్జ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. హుండాయ్ కంపెనీకి కేటాయించిన భూమికి సంబందించిన విషయాలను ఇక్కడ ఉన్న భూమి వాతావరణం పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ కలెక్టర్ రాజు, జహీరాబాద్ ఆర్డిఓ రాంరెడ్డి నిమ్జ్ సిబ్బంది వాపాల్గొన్నారు.

## తాహసిల్దార్‌ను సన్మానించిన వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్




**రాయికోడు, జూన్ 10 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడ్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ ఆశాజ్యోతిని వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె పలువురు నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ నాయకులు ఎన్ మానేయ సుభాష్ కార్యాలయ సిబ్బంది జైపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్న ఉపాధ్యాయుడు

**- ఉపాధ్యాయుడిని అభినందించిన ఎంఇఒ**

**నంగునూరు, జూన్ 10 (జనం సాక్షి)**
ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పిల్లలిద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ మేరకు మంగళవారం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన పిల్లలు ఇద్దరినీ చేర్పించారు. సిద్దిపేటకు చెందిన మన్నె హేమచందర్ దూళ్మిట్ట మండలం జాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తన ఇద్దరి పిల్లలైన భరద్వాజ, అమూల్యశ్రీలను ఇప్పటి వరకు సిద్దిపేటలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదివిస్తున్నారు. తన కుమారుడైన భరద్వాజను ఎనిమిదవ తరగతిలో, కుమార్తె అమూల్య శ్రీ ని ఆరవ తరగతిలో చేర్పించారు. ఈ మేరకు నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డిని కలిసి తన పిల్లలకు అడ్మిషన్ తీసుకున్నారు. స్వయంగా ప్రవేశ పత్రాలను నింపి తన పిల్లిద్దరికీ నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నానని హేమచందర్ తెలిపారు. నంగునూరు ఎంఈవో తగిరెడ్డి దేశిరెడ్డి ప్రధానోపాధ్యాయుడు హేమచందర్‌ను అభినందించారు. ప్రభుత్వ బడిలో విధులు నిర్వర్తిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజలందరికీ నమ్మకం కలిగినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి తల్లిదండ్రులు డబ్బులను వృధా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**తిమ్మాజిపేట, జూన్ 10 (జనంసాక్షి):**
తిమ్మాజిపేట మండల కేంద్రంలో మంగళవారం నాడు జడ్పిహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో తిమ్మాజిపేట మండలానికి చెందిన పలు గ్రామాల పేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎవరైనా డబ్బులు అడుగుతే నా దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ**

**అల్లాదుర్గం జూన్ 10 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంగళ వారం మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు (ప్రొసీడింగ్స్) పత్రాలు ఎంపిడిఓ చంద్రశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పంపిణీ చేశారు. హౌసింగ్ ఏఈ కౌశిక్, ఎంపీఓ లింగప్ప, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బేతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, మండల కాంగ్రెస్ నాయకులు, చంద్ర శేఖర్, చెన్నప్ప, ప్రభు, బాల్ రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దూరి రాజు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**- వంగ రాజేశ్వర్ రెడ్డి**

**నంగునూర్, జూన్ 10 (జనం సాక్షి)**
నంగునూరు మండలం కేంద్రం లో మాల కుల సంఘం ఆధ్వర్యంలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా బోజు, దాసరి కుటుంబ సభ్యులు మంగళహారతులతో డప్పు సప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండ ి ప్రజలందరూసుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని, తల్లిచల్లనిదీవెనలతో మీకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని వేసుకున్నట్టు తెలిపారు. ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా నిర్వహించిన బోజు దాసరి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. అనంతరం బో జు దాసరి కుటుంబ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డికి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, బోజు దాసరి కుటుంబ సభ్యులు బోజు కృష్ణ,బోజు తిరుపతి,దాసరి పెంటయ్య, కర్ణాకర్, రాజు,రాము,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మరణం తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య

**రాజోలి, జూన్ 10 (జనంసాక్షి) :**
తండ్రి మరణాన్ని తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన శాంతినగర్ పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్ పట్టణానికి చెందిన నాగయ్య, గత మే 21న అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పటి నుంచి కొడుకు అమర్నాథ్ (53) జ్ఞాపకాలను మర్చిపోలేక మానసికంగా కృంగిపోయేవాడు. 29వ తేదీన అమర్నాథ్ రాత్రి 7:30 సమయంలో తన పొలం వద్ద గడ్డిమందు తాగి కూతురికి ఫోన్ చేసి తగిన సమాచారం వివరించగా..హుటాహుటిన కుటుంబ సభ్యులు కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య శారదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# దొంగిలించిన కేసులో ఇద్దరు అరెస్టు








**- తూప్రాన్ డీఎస్పి నరేందర్ రెడ్డి**

**తూప్రాన్, జూన్ 10 (జనం సాక్షి):**
వృద్ధ మహిళను మోసం చేసి మత్తులోకి నెట్టి, బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోపిడీ చేసిన జంటను అరెస్టు చేసి తూప్రాన్ డిఎస్పి నరేందర్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈనెల ఏడవ తేదీన కొప్పులపల్లి గ్రామానికి చెందిన బాదనపురం పెంటయ్య వట్టూరు గ్రామానికి చెందిన పాంబండ వరలక్ష్మి లు గజ్వేల్ బస్టాండ్ వద్ద బస్సు కై ఎదురుచూస్తున్న రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మన్నే రామవ్వను గౌరారం గ్రామం వద్ద వదిలేస్తామంటూ నమ్మించి మాయమాటలు చెప్పి మనోహరాబాద్ మండలం వర్క్ బండ గ్రామ శివారులో గల కాత్యాయని దేవాలయం వద్ద తీసుకెళ్లి మత్తు మందులు తాగింప చేసి బలవంతంగా ఆమె మెడలోని బంగారు నల్లపూసల తాడు చెవి కమ్మలు వెండి కాళ్ళ కడియాలు దొంగిలించి పరారయ్యారు. మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు చెప్పారు.

నిందితులు పెంటయ్య వరలక్ష్మిలు గత మూడు సంవత్సరా లుగా సహజీవనం చేస్తూ పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. పెంటయ్య ఆన్లైన్ గేమ్ లకు అలవాటైపొలైనట్లు చెప్పారు. అభరణాలను ఇద్దరు బైక్ మీద దానికి తీసుకెళుతున్న క్రమంలో దండుపల్లి చౌరస్తా వద్ద విజిబుల్ పోలీసింగ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా వీరిని అదుపులోకి తీసి కొని విచారించగా నేరం అంగీకరించారని వీరి వద్దనుండి బంగారు నల్లపూసల తాడు బంగారు చెవి కమ్మలు వెండి కాళ్ళ కడియాలు దొంగిలించిన బజాజ్ పల్సర్ బైక్ తోపాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్‌లు పాల్గొన్నారు. నేల నిషేధించడంలో కృషిచేసిన గోవర్ధన్ రావు రాధాకృష్ణ బిక్షపతిలను ఆయన అభినందించారు.

# కొమ్మినేని అరెస్టు అప్రజాస్వామికం





**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 10 (జనంసాక్షి):**
నాగర్‌కర్నూల్ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టి జైలుకు తరలించడం అప్రజా స్వామికమైన చర్యగా సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, పాదం వెంకటేశ్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బాదం పరమేశ్, కాణాపురం ప్రదీప్, శ్రీనుబాబు, మల్లేశ్, రామ్‌లక్ష్మన్, వినయ్, శ్రీశైలం, సాదిక్ పాషా, పిన్నంశెట్టి సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కొమ్మినేని అరెస్ట్ అక్రమం

**– టీయూడబ్ల్యూజే (ఐజేయూ)**

**అచ్చంపేట, జూన్ 10 (జనం సాక్షి) :**
సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయి బాబు తీవ్రంగా ఖండించారు. విశ్లేషకుడి మాటలను 'సాక్షి' మీడియా ఖండించినప్పటికీ అరెస్ట్ చేశారన్నారు. 70 ఏళ్ల కొమ్మినేనిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి టాక్ షోలు చేసే వారు అనేక అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని కొమ్మినేనిపై పెట్టి నట్టు వారందరిపైనా అక్రమ కేసులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. మహిళలను కించపరి చేవిధంగా, వారి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఎవరూ మాట్లాడకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. లైవ్ షో చర్చలో పాల్గొన్న విశ్లేషకులు చేసే వ్యాఖ్యలను ఎడిట్ చేసే అవకాశం ఉండదన్నారు. ముందుగా రికార్డ్ చేసిన వీడియోలను మాత్రమే ఎడిట్ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలకు సాక్షి మీడియా, కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ చెప్పినప్పటికీ కనీసం మందులు తీసుకోనివ్వకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాక్షి కార్యాల యాలపై దాడి చేశారని, ఇలా మీడియా కార్యా లయాలపై రాజకీయ ప్రేరేపిత దాడులు సరైన విధానం కాదన్నారు.

# కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎంపిక



**గద్వాల్ రూరల్, జూన్ 10 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ కోఆపరేటివ్ సొసైటీ వారు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో గద్వాల పట్టణ కళ్ళు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్,ఎన్నికల పర్యవేక్షణ అధికారి యాదగిరి యాదవ్, గద్వాల ఎక్సైజ్ సీఐ గణపతి రెడ్డి,ఎస్ఐ వెంకటేష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు. గద్వాల పట్టణ కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడు జి.కృష్ణ,ఉపాధ్యక్షుడు నందకిషోర్ గౌడ్ డైరెక్టర్లుగా పద్మావతి,రఘుపతి గౌడ్,సుజాతను ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ కల్లు గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. గౌడ్ సంఘ సభ్యులు వీరన్న గౌడ్, గోవర్ధన్ గౌడ్,రఘురాజ్ గౌడ్,కొంకల సీతారాములు గౌడ్, ఎస్ వివిఎం శ్రీనివాస్ గౌడ్,లక్ష్మీ దేవమ్మా,రాఘవేంద్ర గౌడ్,సీతారాముల గౌడ్,ఎల్లా గౌడ్,ఎల్ఐసి శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,గిడ్డయ్య గౌడ్,ఆనంద్ గౌడ్,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను బాల్యవివాహాలను సమూలంగా నిర్మూలించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)**
బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ప్రత్యేక డ్రైవ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేకత దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 9 నుండి 14 వరకు బాల కార్మికుల రక్షణ,గుర్తింపు పునరావాసంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను పనిలో పెట్ట కుండా, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ టీమ్ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు,షాపులు, ప్రమాదకర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు.14 సంవత్సరాల్లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని,18 సంవత్సరాల్లోపు వారైతే బాలల న్యాయ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వచ్ఛంద సేవా సంస్థలు,యువత తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అధికారి వేణు గోపాల్,డీడబ్ల్యూవో సునంద,డీసీపీవో నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**వీపనగండ్ల జూన్ 10 (జనం సాక్షి)**
మండలంలోని రంగవరం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను నాయకులు మంగళవారం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిచ్చన్న సాగర్ మాట్లాడుతూ మంత్రి జూపల్లి చొరవతో గ్రామంలో అనేకమందికి సీఎం సహాయ నిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మీనిగా స్వామి, శ్రీనివాస్ రెడ్డి నరసింహ, చిట్టెమ్మ, గ్రామ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నేతలు

**- చేసిన పనులకు బిల్లులు కాలేదని వినతి**



**మానవపాడు, జూన్ 10 (జనం సాక్షి)**
మానవపాడు మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉషణమ్మ గత కాలంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో తమ బిల్లులకు సంబంధించిన యంబి పోయింది అని అప్పటి పంచాయతీ సెక్రటరీ, ఎంబీ పోగొట్టడం వలన బిల్లు కాలేదని ఇటీవల మానవపాడు పోలీస్ స్టేషన్లో కూడా కంప్లీట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రావడంతో అక్కడికి వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా పూల బోకే అందజేసి, అనంతరం కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ విషయంలో ఆయన స్పందించినట్లు తెలిపారు.

## జంగారాయి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**చిన్నశంకరంపేట, జూన్ 10 (జనం సాక్షి)**
చిన్నశంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో మంగళవారం మెడిసిటీ హాస్పటల్ సౌజన్యంతో, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో రోగులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, కంతులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలకు పరీక్షలు డాక్టర్లు కార్తీక్, శృతిక, వర్షా ,నర్స్ లావణ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శైలజ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల ప్రభాకర్, వెన్నెల సిద్ధిరాములు, ఆరె విటల్, మార్కెటింగ్ ఇంచార్జ్ సంజయ్, నాగార్జున, రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**పాపన్నపేట, జూన్ 10 (జనంసాక్షి):**
పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో 62 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంచాయతీ కార్యదర్శి నయీమ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా గత పదేండ్ల కేసిఆర్ పాలనలో పాపన్నపేట గ్రామానికి ఇండ్లు మంజూరు కాలేదని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్,బి.మల్లయ్య,మాజీ కో ఆప్షన్ గౌస్,కాంగ్రెస్ నాయకులు టప్ప రాములు, నిటలాక్షప్ప,నరేందర్ గౌడ్,మంగలి లక్ష్మణ్,చోటు తదితరులు ఉన్నారు.

## శ్రీరంగాపూర్ మండల బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటు



**శ్రీరంగాపూర్ జూన్ 10 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. మంగళవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కంబాలాపూర్ గ్రామంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశానికి మండల అధ్యక్షుడు ఎన్ విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గాను ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి రాఘవేందర్ గౌడ్ హాజరయ్యారు. మండల కార్యవర్గ సమావేశంతో పాటు నూతన మండల కమిటీ ప్రకటించడం జరిగినది. రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మోడీ సారాధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామరెడ్డి, బాపాజీ సీనియర్ నాయకులు మేకల రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

# పార్టీలు మారినా రాష్ట్ర అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదు

## - మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**నాగర్ కర్నూల్ ఆర్సీ,జూన్ 10(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ 18 నెలలు పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదని బిజెపి నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్‌కు అధికారం అప్పగించిన కుటుంబంలోని అల్లుడు, కుమారుడు తాను ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గాలకు మాత్రమే నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని మిగిలిన నియోజకవర్గలను నిర్లక్ష్యం చేస్తే ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు వేల కోట్ల నిధులను మంజూరు చేసుకోవడం జరుగుతుందని ఆరోపించారు. పాలకులు మారినా పార్టీలు మారినా సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితులు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 11 సంవత్సరాల లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పథకాలను తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని, అందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో విస్తృతంగా సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో టీడీపి కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి రావడం జరిగిందని రాబోయే ప్రభుత్వం బిజెపి అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని గతంలో ఒకరు దక్షిణ తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తే ప్రస్తుతం ఉత్తర తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడేందుకు ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ట్రిబుల్ తలాక్ బిల్లు ఆస్తుల సవరణ చట్టం లాంటి బిల్లులను పారదర్శకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళాభ్యుదయానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగంలో కూడా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో పరిగణలోకి తీసుకొని నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని తెలిపారు. మేకింగ్ ఇండియా పేరుతో స్వయంగా ఆయుధాలను తయారు చేసుకోవడం వల్ల ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని అన్నారు. అంత్యోదయ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో మాజీ బీసీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు మాజీ ఎంపీ పోతుగంటి రాములు నాయకులు సుబ్బారెడ్డి భరత్ నాగరాజు, రాజవర్ధన్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ నారాయణ చారి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

### - అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**చిన్నశంకరంపేట, జూన్ 10 (జనం సాక్షి)** మండలంలోని టీ మందాపూర్ తండా కి చెందిన లకావత్ మంగ్లీ ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ నాయక్, బద్రియ, శీను, రాంజీ, రవి, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిళ్లలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం



**రాజోలి, జూన్ 10 (జనంసాక్షి) :** మండలంలోని తుమ్మిళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గ్రామస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ..పిల్లల ఎలాంటి సమస్యలు వాటిలితే వెంటనే 1098, 112 ఫోన్ చేసి చెప్తే సమస్యకు పరిష్కార మార్గాలను వారి భవిష్యత్తుకు తగు మార్గదర్శకలు కల్పిస్తారన్నారు. గ్రామంలో అనాధ బాలలకు స్పాన్సర్షిప్ అందించే విధంగా ప్రభుత్వం చూస్తుందని, గ్రామంలో బాల్య వివాహం జరగకుండా చూడాలన్నారు. విద్యార్థులు చదువుల్లో డ్రాప్ అవుట్ కాకుండా, బాలల పైన లైంగిక వేధింపులు జరగకుండా చూసే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అందరికీ చట్టాల పైన అవగాహన ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు.

## పరిశుభ్రంగా ఉండాలి : ఎంఈవో ప్రతాప్ రెడ్డి



**పాపన్నపేట,జూన్ 10(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి సూచించారు. బడులు ప్రారంభం అవుతున్న వేళ విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు,పాపన్నపేట కాంప్లెక్స్ వంట కార్మికులకు ఉన్నత పాఠశాలలో మంగళవారం తమ విధులపై అవగాహన కల్పించారు. పరిసర ప్రాంగణాలు, మధ్యాహ్న భోజనం తయారీలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈసందర్భంగా పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్.ఎం.మహేశ్వర్ తదితరులు ఉన్నారు.కాగా మండల వనరుల కేంద్రంకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల ఏకరూప దుస్తులను ఎస్‌హెచ్‌జి నుండి వచ్చినట్లు తెలిపారు.

## నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయాలి : ఎంపీడీవో

**ఉర్కొండ, జూన్ 10 (జనం సాక్షి) :** వనమోత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయాలని మండల ఎంపీడీవో కృష్ణయ్య కార్యదర్శులకు అవగాహన కల్పించారు. మండలంలోని రాంరెడ్డిపల్లి, జగబోయినపల్లి, బొమ్మరాసిపల్లి, బాల్యాలోక్యతాండా గ్రామాల్లోని నర్సరీలను మంగళవారం సందర్శించి ఈ సంవత్సరం వర్షాకాలంలో వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. షిఫ్టింగ్, గ్రేడింగ్ చేసుకొనుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, (ఎంపీఓ), నర్సింహా( ఏపీఓ), కిరణ్ కుమార్, శ్రీనివాసులు, మహేష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రాజోలి ఎస్సైపై చర్య తీసుకోవాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)** రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల కంపెనీకి అనుకూలంగా రైతులపై అమాయక రైతులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిన రాజోలి ఎస్సైపై చర్యలు తీసుకోవాలని మంగళవారంనాడు సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. పెద్ద దన్వాడ లో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని, పరిశ్రమ నిర్మాణాన్ని చేపట్టరాదని, జైలుకు పంపిన రైతులను వెంటనే విడుదల చేయాలని, రైతులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని, పరిశ్రమ యాజమాన్యం పైన కేసులో నమోదు చేయాలని, రాజోలి ఎస్సై పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, ఉప్పేరు నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు,పాలమూరు అధ్యయన వేదిక ఎక్బాల్ పాషా, బిఆర్ఎస్ నాయకులు టవర్ మక్బూల్, బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ కుమార్, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆతిక్-ఉర్- రెహమాన్,ఆవాజ్ నాయకులు రహమతుల్లా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, హమాలీ సంఘం నాయకులు రంగన్న,గజేంద్ర, రాజేష్, పెద్ద ధన్వాడ రైతులు అలెగ్జాండర్, వీరన్న గౌడ్, శ్యాంప్రసాద్, ఏసన్న, దేవవరం, సామేలు, మోషన్న, చిన్న రంగన్న, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘన స్వాగతం




**జడ్చర్ల, జూన్ 10 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటి సారిగా మక్తల్ నియోజకవర్గానికి వెళ్తున్న వాకిటి శ్రీహరికి జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక నాయకులు గజమాలతో సన్మానించారు.

## వైభవంగా వన దుర్గమ్మ పల్లకి సేవా

**పాపన్నపేట, జూన్ 10 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం మంగళవారం పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా కన్నుల పండువగా నిర్వహించారు. సుందరంగా పూలతో అలంకరించిన పల్లకీలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది శ్యామ్ రాజ్,రవి వీర్ కుమార్, బ్రహ్మాచారీ, ప్రభాకర్ రెడ్డి,సాయిబాబా,నరేష్ ఉన్నారు.



## పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోండి



**కంగ్టి, జూన్ 10 (జనం సాక్షి) :** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కంగ్టి పశువైద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జెడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ ముస్తాక్‌పై చర్య తీసుకోవాలన్నారు. పశువుల ఆసుపత్రిలో రెగ్యులర్ పశు వైద్యాధికారిని నియమించాల ని కోరారు. గత నెల 26న బర్రె నీళ్ల తాగడం లేదని మేత మెయ్యడం లేదని కంగ్టిలోని వెటర్నరీ వైద్యశాలకు తీసుకెళ్తే అక్కడ డాక్టర్, అటెండర్ లేకపోవడంతో జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సమయపాలన పాటించని పశు వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో జూన్ 10 జనంసాక్షి**

ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలిగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు, మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, డి. టి నందకిశోర్, ఆర్.ఐ. రాఘవేంద్ర , మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సు విజయవంతం చేయండి

**- ఎస్సీ సెల్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య**



**వెల్దండ, జూన్ 10 (జనంసాక్షి) :**

వెల్దండ గ్రామపంచాయతీ రైతు వేదిక వద్ద బుధవారం భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు ఉంటుందని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు మొత్తం ఏ సమస్య ఉన్నా ఈ సదస్సులో అర్జీ పెట్టుకోవచ్చు అన్నారు.

# ప్రపంచంలోనే నెంబర్ వన్ ప్రాజెక్టు కాళేశ్వరం

**- జాతీయ పార్టీల విమర్శలు అర్థరహితం**

**- బీఆర్ఎస్ నేతలు శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రావు**



**చేర్యాల, జూన్ 10 (జనంసాక్షి) :**

ప్రపంచంలోనే నెంబర్ వన్ ప్రాజెక్టు కాళేశ్వరం కట్టిన ఘనత కేసీఆర్ కే దక్కిందని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఎక్కడలేని విధంగా నిర్మించి ప్రజలకు తాగు సాగునీరు అందించి పచ్చదనం చేసి పాడిపంటలు పరిశుభ్రంగా పండేందుకు కేసిఆర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. కొన్ని జాతీయ పార్టీలు కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ను బదనాం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. నాగార్జునసాగర్, నర్మదా, శ్రీరామ్ సాగర్, బక్రాం మంగల్ లాంటి తదితర ప్రాజెక్టులు నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలకు దశాబ్దాలు పట్టిందని అన్నారు. 4 సంవత్సరాల వ్యవధిలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టించి రైతంగానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. నేడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు హాజరవుతున్న నేపథ్యంలో చేర్యాల ప్రాంత బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, బీరెడ్డి ఇన్నారెడ్డి, యూత్ అధ్యక్షులు యాట భిక్షపతి, పచ్చిమట్ల మానస గౌడ్, ఒగ్గు శ్రీశైలం, ఊట్కూరి అమర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి : బిఎస్ఎఫ్

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 10 (జనంసాక్షి):**

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను వారి తల్లి దండ్రులను రంగు, రంగుల కర పత్రాలతో లేనివి, వున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ, ఉచిత రవాణా సౌకర్యం,ఫీజులలో రాయితీ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి విద్యార్థులు పాఠశాలలో చేరిన తర్వాత ఎక్కువ ఫీజుల వసూలు చేసే పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ అనుమతులు పొందిన పాఠశాలలోనే మీ పిల్లలను చేరిపించాలని ఆయన అన్నారు. నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై విద్య అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు అన్నారు.



# ప్రైవేట్ బడులు వద్దు.. ప్రభుత్వ బడులు ముద్దు..

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**



**జడ్చర్ల, జూన్ 10 (జనం సాక్షి):**

ప్రైవేటు బడులు వద్దని, ప్రభుత్వ బడులు ముద్దని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సంజీవయ్య కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బడి ఈడు పిల్లలందరినీ ప్రైవేట్ బడికి పంప కుండా ప్రభుత్వ బడికి పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధనతో పాటు అనుభవజ్ఞులు, నిష్ణాతులైన ఉపాధ్యాయు లతో బోధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎం చంద్రకళ, ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడులను కాపాడుదాం : దండు శేఖర్

**కృష్ణ, జూన్ 10 (జనం సాక్షి):**

పేద ప్రజల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని ముడుమాల్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఎచ్ ఎం.దండు శేఖర్ అన్నారు. మంగళవారం



ముడుమాలలో అంగన్వాడీ కేంద్రాల నుండి అడ్మిషన్లు తీసుకొని, వారి తల్లిదండ్రులను అడిగి అవసరమగు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, యువకులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుకొనే ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బడిఈడు వయస్సు గల పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి, వాటి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు కవిత,సునిత, వెంకటేశ్వర మ్మ, దౌలత్ బీ, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్కూల్లో మీపిల్లల్ని చేర్పించండి బడిబాట



**మహమ్మదాబాద్ /గండిడ్ జూన్10(జనంసాక్షి) :**

మహమ్మదాబాద్, గండిడు మండలాల్లో ఉన్నగ్రామాలలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలలో అధిక సంఖ్య పెంచేందుకు మంగళవారం ప్రతి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వపాఠశాల ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్నభోజనం విద్యబోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుతం అని ఉపాధ్యాయుల బృందం తెలియజేశారు. కార్యక్రమంలో అరుణాదేవి బోరు కృష్ణయ్య,సికిందర్,వెంకటయ్య, తుకారం పాల్గొన్నారు.

### బడిబాటలో విద్యార్థుల నమోదు పెంపునకు విస్తృత కృషి



**మక్తల్, జూన్ 10 (జనంసాక్షి)**

మక్తల్ మండలంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీపీఎస్ ఎస్సీ, మారుతి నగర్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి, ఉపాధ్యాయులు పి. బాలరాజు, వివేకానంద చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతుల కల్పన గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల వివరాలు సేకరించారు. అంతేకాకుండా, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో వారిని భవిత కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేశారు. ఈ బడిబాట కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను చాటిచెబుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావంతో పనిచేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య

**- గొట్టిపర్తి రామస్వామి గౌడ్, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు**



**నంగునూరు, జూన్ 10 (జనం సాక్షి)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల మానసిక పరిస్థితికి విరుద్ధంగా బోధన చేయడం వల్ల వారిపై ఒత్తిడి పెరుగుతుందని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన నంగునూరులో మంగళవారం ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలను అందించి ప్రభుత్వ పాఠశాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి అనుగుణంగా బోధన పాటు క్రీడలకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల ఆర్థికంగా భారం కావడమే కాక విద్యార్థులపై ఒత్తిడి పెరిగి చదువులో వారిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, వంశీకృష్ణ, ఏల రాజి రెడ్డి, కన్యాలాల్ , నగేష్, సుశీల, మండల గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తాం

**- ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ**



**సంగారెడ్డి, జూన్ 10 (జనం సాక్షి)**

ఈనెల 11 బుధవారం ప్రారంభం కానున్న మనీ న్యూరో దయాబెటిక్ ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్, ఎల్ఐసి కార్యాలయం ముందు 30వ వార్డులో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో నిర్మితమైన మనీ న్యూరో దయాబెటిక్ ఆసుపత్రి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాము సాహితీ మాట్లాడుతూ మనీ న్యూరో దయాబెటిక్ ఆసుపత్రి బుధవారం శ్రీ జ్యోతి ర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర సిద్ధాంతి ప్రారంభించనున్నట్లు తెలిపారు. న్యూరో, దయాబెటిస్, జనరల్ మెడిసిన్ వంటి విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఓపి సేవలు ఉచితంగా, న్యూరో దయాబెటిక్ క్యాంప్ ఉచితంగా అలాగే టెస్టులపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్టు నిర్వాహకులు తెలి పారు. జిల్లా, పట్టణ ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాహితీ రాము సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**- టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**



**పటాన్చెరు, జూన్10 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ మంగళవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ని, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, తన నియా మకానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ అన్నారు. తన నియామకానికి సహకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తాననీ, తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అధిక ఎరువులు వాడొద్దు : శాస్త్రవేత్తలు



**పాపన్నపేట,జూన్10 (జనంసాక్షి):**

రైతులు మోతాదుకు మించి పంటకు అధిక ఎరువులు వాడొద్దని శాస్త్రవేత్తలు డా.మహేంద్ర కుమార్,ప్రసాద్ సూచించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా వరి పరిశోధన సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లాపూర్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంట నేల నమూనా పరీక్ష,అధిక దిగుబడి,సస్యరక్షణ,సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అన్నదాతలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు సాయి ప్రసాద్,చిన్న బాబు,రవికుమార్,ఏడిఏ విజయ నిర్మల,ఏవో నాగమాధురి,ఏఈవోలు అభిలాష్, జనార్దన్,రజిత,ఆత్మ ప్రాజెక్ట్ డిప్యూటీ మేనేజర్ అంబికా సోనీ,కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడు,ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**రేవల్లి, జూన్ 10 (జనంసాక్షి)**



ఏదుల మండల కేంద్రానికి చెందిన గుణమోని రాములు (47) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వృత్తి కూలీ, ఇతనికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు కలరు. డబ్బుల విషయంలో భార్యతో గొడవపడి ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి పొలం దగ్గర ఉన్నటువంటి పెద్దగుట్ట దగ్గర క్షణికావేశంలో మంగళవారం నాడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలు

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**
**ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఐపీఎస్‌కి ఎంపికయ్యా : సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్**
**పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం : శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, జూన్10 (జనంసాక్షి)**

విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని.. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని..చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి.. కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత



దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**- తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్**



**గద్వాల నడిగడ్డ, జూన్ 10 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం ఈనెల 29, 30వ తేదీలలో వరంగల్ లో టీపీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ప్రజా ఫ్రంట్ నాయకులతోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించిందనీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజా సమితి హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందనీ,కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజి లేకుండా సంస్థ పోరాడిందన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ అంబన్న, శంకర ప్రభాకర్, ఉమ్మడి జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు సుభాన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మన్నెంకొండ,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న, చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జయమ్మ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హలీం బాష, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య,మహేష్ పౌర హక్కుల సంఘం మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరి కిశుభాకాంక్షలు తెలిపిన గద్వాల కాంగ్రెస్ నేతలు

**గద్వాల్ రూరల్ జూన్ 10 జనంసాక్షి**



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ డాక్టర్ వాకిటి శ్రీహరిని హైదరాబాద్ నందు వారి స్వగృహంలో సోమవారం రోజు రాత్రి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల కాంగ్రెస్ సీనియర్ రాజకీయ ప్రజా ప్రతినిధులు టిఎన్ఆర్.జగదీష్,డిటిడిసి నరసింహ,చేపల చిన్న,జడవాయి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కుట్టు మిషన్ శిక్షణ

**కంగ్టి, జూన్ 10 (జనం సాక్షి)**

ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్నటువంటి ఉపాధి కూలీలకు కుట్టు మిషన్ శిక్షణ నెల రోజులపాటు ఇవ్వడం జరుగుతుందనిశిక్షణ ఎస్బిఐ రిసోర్స్ పర్సన్ నరసింహ అన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. శిక్షణ సమయంలో మధ్యాహ్నం భోజన వసతి ఉంటుందన్నారు. కుట్టుమిషన్ శిక్షణ సురేఖ సమన్వయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. మొత్తం 39 మంది హాజరైనారు. మిగిలిన వాళ్ళు ఎవరైనా ఉంటే వారిని కూడా రేపటి నుంచి హాజరు కమ్మని ఆదేశించారు. మంచి శిక్షణను తీసుకొని జీవన ప్రమాణాలను పెంచుకోవడానికి దీనినే ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఈ శిక్షణ పొందిన తర్వాత ఇచ్చే సర్టిఫికెట్ ద్వారా అన్ని కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే కార్పొరేషన్ లోన్స్ లో వారందరికీ ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సుభాష్, ఎంపీడీవో సత్తయ్య ,సీసీలు కాలప్ప, సంతోష్, శివ శంకర్ పాల్గొన్నారు.

